

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 09 జనవరి 2023 పేజీలు : 04


# చంద్రబాబును కలిసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి

- పిజేఆర్ ట్రస్టు సేవలు అమోఘం - పిజేఆర్ ట్రస్టు 2023 క్యాలెండర్లను ఆవిష్కరించిన చంద్రబాబు





చంద్రబాబును కలిసిన పెరుమాళ్ళ, పిజేఆర్ ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

**పామిడి, జనవరి 08 ప్రభాతవార్త**

పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు, టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో తెలుగుదేశంపార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. పిజేఆర్ ట్రస్టు 2023 క్యాలెండర్‌ను చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. జిల్లా టిడిపి మరీ ముఖ్యంగా గుంతకల్లు వ్యవహారాలు వారి మద్య చర్చకు రాగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వ నిర్లక్షవిధానాలను వివరిస్తూ టిడిపిని గెలిపించాలని నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమాలపై పెరుమాళ్ళ జీవానందరెడ్డి చంద్రబాబునాయుడుకు వివరించినట్లు తెలుస్తోంది. పిజేఆర్ ట్రస్టు ద్వార మీరు ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘమని చంద్రబాబునాయుడు కొనియాడారు. పార్టీ నిర్మాణానికి పాటుపడుతూనే ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ విధానాలను ఎండగడుతూ ప్రజలకు అండగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చంద్రబాబునాయుడు సూచించగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తూ అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలను పూర్తిగా తగ్గించి శాంతియుత వాతావరణం రావాలంటే మీరు తిరిగి ముఖ్యమంత్రి కావాలని అందుకోసం మేము ఎలాంటి త్యాగాలకైనా సిద్దపడి టిడిపి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలియజేయటం జరిగిందనా న్నరు. రాబోవు కాలం మనదేనని ట్రస్టు సేవా కార ్యక్రమాలను కొనసాగిస్తూనే పార్టీని గెలిపించాలని టిడిపిలో మీకు మంచి భవిష్యత్తు ఉందని చంద్రబాబునాయులు చెప్పారన్నారు. చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న ప్రజాధరణను చూసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తన ఓటమి ఖాయమని తెలిసిపోవటం కారణంగానే రాత్రికి రాత్రి చీకటి జి.ఓలను తీసుకొస్తున్నారని పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. భవిష్యత్తు టిడిపిదేనని చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీవారి నూతన రథం తయారీ

# విరాళాల వెల్లడిలో గోప్యత..!

- విరాళాలిచ్చిన దాతలకు రసీదులు ఇవ్వడంలోనూ మతలబులు
- ఇదివరకు బ్యాంకు అకౌంట్ల ద్వారానే మెజార్టీ భాగం విరాళాల సేకరణ
- విరాళాలు రూ.76 లక్షలు దాటినా మొదలవ్వని రథం తయారీ
- అనూహ్యంగా రూ.2.4 కోట్లకు చేరిన రథం తయారీ అంచనాలు
- విరాళాల సేకరణపై విజిలెన్స్ తనిఖీలు జరగాలంటున్న భక్తులు



శిథిలావస్థలతోవున్న పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి రథం

**ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి నూతన రథం తయారీకు భక్తులు అందిస్తున్న వివరాలను వెల్లడించడంలో ఆలయ అధికారులు గోప్యత పాటిస్తుండటం పలు విమర్శలకు, అనుమానాలకు తావిస్తోంది. ఇదివరకు ప్రతి శనివారం ఆలయ కార్యనిర్వహణ అధికారులు గడిచిన వారం రోజుల్లో భక్తులు అందించిన వివరాలను వారి చిరునామాలతోపాటు మీడియాకు వెల్లడించడం జరుగుతూ రాగా కొన్ని నెలలుగా వాటి ఊసే లేకుండా పోయింది. భక్తుల నుండి విరాళాలు అందుతున్నా దాతల వివరాలు మాత్రం ఎవరికీ తెలియని పరిస్థితులు నేడు నెలకొన్నాయి. ఇదివరకు మెజార్టీ భాగం విరాళాల సేకరణ నేరుగా ప్రత్యేక బ్యాంకు ఖాతాల ద్వారానే జరుగగా నేడు నగదు రూపంలో సేకరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. విరాళాలిచ్చిన దాతలకు రసీదులు ఇవ్వడంలోనూ అనేక మతలబులు చోటు చేసుకొంటున్నాయని అడిగితేగాని రసీదులు ఇవ్వడంలేదన్న ఆరోపణలు లేకపోలేదు.

**వివరాల్లోకి వెళితే...**

శ్రీ లక్ష్మినరసింహస్వామి రథం పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో నూతన రథం తయారు చేయాలని నిర్ణయించి అందుకు 1.4 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 70 లక్షల రూపాయలను భక్తుల నుండి విరాళాల రూపంలోనూ మరో 70 లక్షలను ఆలయ నిధుల నుండి వినియోగించుకోవాలని నాటి ఆలయ అధికారులు అంచనాలు తయారు చేయించారు. ఈ క్రమంలోనే గత 2020 జూలై నుండి నూతన రథం తయారీకు విరాళాల సేకరణను చేపట్టారు. ఇందుకోసం స్వామి వారి భక్తులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేయడంతోపాటు ఉరవకొండ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో అకౌంట్ నంబర్: 91122867784, యూనియన్ బ్యాంక్‌లో అకౌంట్ నంబర్ 520101267359986ను తెరిచి వాటి ద్వారానే మెజార్టీ భాగం విరాళాలను సేకరించడం ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఎవరైనా నగదు రూపంలో విరాళాలు అందించేందుకు వచ్చినా వారికి బ్యాంకు అకౌంట్ నంబర్లు అందించి అందులోనే వేయాలని సూచించడం అలా సాధ్యకాని పక్షంలో మాత్రమే నగదును సేకరించి వెంటనే రసీదులు ఇవ్వడం జరుగుతూ వచ్చింది. ఈక్రమంలోనే ఒకరిని చూసి మరొకరు దైవకార్యంలో తాము కూడా భాగస్వాములను కావాలన్న ఉద్దేశంతో కరోనా కష్టకాలంలోనూ విరాళాలను అందించగా అనుకున్న లక్ష్యంమేర 70 లక్షల రూపాయల విరాళాలు సమకూరగా రథం తయారీకు టెండర్లు సైతం పిలిచినా ఆ ప్రక్రియ వివిధ కారణాలతో కార్యరూపం దాల్చలేదు. అయితే నేటికీ రథం తయారీకు వివరాలు వస్తూనే ఉన్నా వాటి గూర్చి ఎవరికీ తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రథం తయారీ విరాళాలు 76 లక్షల రూపాయలు దాటినట్లు తెలుస్తుండగా తయారీ కార్యరూపం దాల్చకపోగా రథం తయారీ అంచానా సైతం అమాంతం పెరిగి నేడు 2.4 కోట్లకు చేరింది. అయితే ఎప్పటికప్పుడు దాతల వివరాలను వెల్లడించాల్సిన అధికారులు గోప్యత పాటిస్తుండటం పలు అనుమానాలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవారి దర్శనానికి వచ్చి అప్పటికప్పుడు నదగు రూపేనా విరాళాలు ఇచ్చే భక్తులు అడిగితే తప్ప రసీదులు ఇవ్వడంలేదని కొందరికి పోస్టు ద్వారా పంపుతామని చెప్పి పంపేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విరాళాలు ఇచ్చిన దాతలకు ఇస్తున్న రసీదును, భక్తుల వివరాలను పరిశీలిస్తే అనేక ఆసక్తికరమైన విషయాలు బయటకొస్తాయని పలువురు చెబుతున్నారు. భక్తుల నుండి నగదు రూపేనా విరాళాల సేకరణను నిలిపివేసి నేరుగా బ్యాంకు అకౌంట్ల ద్వారానే సేకరిస్తే పారదర్శకంగా ఉంటుందని, భక్తులిచ్చిన విరాళాలు సద్వినియోగం కావడానికి వీలుంటుందని అంటున్నారు. శ్రీవారి రథం తయారీకు జరుగున్న విరాళాల సేకరణపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# నగరంలో అభివృద్ధికి చిరునామా మేమే

- నాలుగు సంవత్సరాలుగా అసెంబ్లీలో ఒక్క మాటైనా మాట్లాడావా
- దివాకర్‌రెడ్డికి నాకు గొడవ పెట్టింది నీవు కాదా
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేపై మాజీఎమ్మెల్యే ఫైర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

**అనంతపురం అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త**

నగరంలో అభివృద్ధికి చిరునామా తెలుగు దేశంపార్టీ అని, ఎవరు అభివృద్ధి చేశ్తారో చర్చకు సిద్దమని మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం తెలుగు దేశంపార్టీ అర్బన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 30 సంవత్సరాలుగా మీ కుటుంబం రాజకీయాల్లో ఉందని, ఎంపిగా ఎమ్మెల్యేగా మీరు రాష్ట్రప్రభుత్వం నుంచి నగర అభివృద్ధికి ఎంత తెచ్చారో చెప్పాలన్నారు. నీకు సత్తా ఉంటే అండర్ గ్రౌండ్ అంశం కెబినెట్‌లో ఆమోదించి పనులు మొదలు పెట్టించగలవా అన్నారు. పిటిసి గ్రౌండ్‌ను సెమీ ఇండోర్ స్టేడియంగా అభివృద్ధితోపాటు టిడ్కో 6 వేల ఇల్లు, సూర్యనగర్ రోడ్డు, బస్టాండ్ రోడ్డుతోపాటు శిల్పారామం, 30 సంవత్సరాలపాటు నగరంలో నీటి సమస్య రాకుండాచేశామన్నారు. అనంత నగరాభివృద్ధికి ఎవరు కృషి చేశారో దీనిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. అనంతమైన అబద్దాలకు పెట్టింది మీరని ఎద్దేవా చేశారు. నగరంలో ఒక్క చెట్టు అయినా నాటావా, నగరంలో వేల చెట్లునాటామన్నారు. ఒక్క ఐమాక్స్ లైట్లు వేశావా అన్నారు. ఫెర్రర్ విగ్రహంపై రాజకీయం చేస్తున్నావు అంటావా.. నా సొంత ఖర్చులతో చేయించి, పార్టీలకు అతీతంగా అందర్నీ పిలిచి విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. విగ్రహం ఏఆర్పటు కోసం కోర్టు నుంచి అనుమతులు తెచ్చి అయినా పునర్ ప్రతిష్టిస్తామన్నారు. మీ నాన్న

మిగతా 4 లో...

# ప్రతి కుటుంబంలోనూ సంతోషం నింపడమే జగనన్న లక్ష్యం

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్



మంత్రి ఉషాశ్రీ చరణ్ లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ‌చరణ్

**శెట్టూరు, జనవరి 8 ప్రభాతవార్త**

ప్రతి కుటుంబంలోనూ సంతోషం నింపడమే జగనన్న లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఆదివారం శెట్టూరు మండలం లక్ష్మంపల్లిలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆమె గడపగడపకు తిరుగుతూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రజలు పొందిన లబ్దిని గురించి లబ్దిదారులకు వివరించారు. అదే విధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి, అధికారులకు వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఇటీవల మధ్యలో దళారి వ్యవస్థ ఉండేదని అదిమొత్తం దోచుకుని తినేదని, కాని మన జగనన్న ప్రభుత్వం హయాంలో మాత్రం అటువంటి వారికి చోటు లేదని నేరుగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మొత్తం ప్రజల చేతుల్లోకి చేరుతోందన్నారు. లబ్దిదారులకు పథకాలు అందుతున్న విధానాన్ని చూపి ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, వీటిని ప్రజలు ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా లబ్దిదారులకు అర్హత ఉండి కూడా ఏవైనా పథకాలు అందక పోతే టెక్నికల్ సమస్య వల్లే అవుతుందని, కావున వెంటనే ఆ సమస్యలను పరిష్కరించుకుంటే లబ్దిదారులకు సంక్షేమ పథకాలు కచ్చితంగా అందుతాయన్నారు. క్రిందిస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను వెంటనే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగావతి, తహశీల్దారు పనికుమార్, ఏపిఓ రమేష్ యాదవ్, విద్యుత్ జై కృష్ణ, సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు, జడ్పిటిసి మంజునాథ్, ఎంపిపి లక్ష్మిదేవి, సోమనాథ్‌రెడ్డి, సర్పంచు చిట్టెమ్మ, మండల కన్వీనర్ శివన్నయాదవ్, వైస్ ఎంపిపి లక్ష్మిదేవి, మండల వైఎస్ఆర్‌సిపి యూత్ అధ్యక్షులు ముత్యాలు, శెట్టూరు మాజీ సర్పంచు బొమ్మాజి రమేష్, పెరుగు పాలెం సర్పంచి తీన్మార్ తిమ్మరాజు, మండల బూత్ కన్వీనర్ సుధాకర్, నాయకులు, గజ్జి వన్నూరు స్వామి, హిమాంవలి, పెదరాయుడు, కంకర ప్రసాద్, నల్లప్ప, జయరాంరెడ్డి, ఎర్ర బుర్రపల్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ చరిత్ర ఎంతో గొప్పది

- సాధన నవల ఆవిష్కరణలో సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి



సాధన నవల ఆవిష్కరణ చేస్తున్న సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి

**అనంతపురం సిటీ, జనవరి 8 ప్రభాతవార్త**

రాయలసీమ చరిత్ర ఎంతో గొప్పదని ఎందరో కవులు, కళాకారులు, నాయకులను అందించిన ఘనత ఉందని ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. ప్రముఖ కథా నవలారచయిత వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కార గ్రహీత డా.శాంతి నారాయణ రచించిన సాధన (గాయపడిన నేల) నవలా ఆవిష్కరణ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పలపాటి వెంకటేష్ అధ్యక్షత వహించగా ఆర్.నారాయణమూర్తితోపాటు ప్రముఖుల చేతులుమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డా.శాంతినారాయణ సాహిత్యం నిండా దళిత బహుజనులు కనిపిస్తారని సాధన నవలలో సీమ అస్థిత్వం లభిస్తుందని, సీమ అభివృద్ధి కోసం ఈ ప్రాంత వాసులు కృషి చేయాలని సూచించారు. ప్రధానంగా ఈ నవలలో కరువు సీమ గురించి రాయలసీమ వెనుకబాటు గురించి సాగునీటి సమస్య గురించి రాయలసీమ ప్రజల సంఘర్షణ జీవితాన్ని చిత్రీకరించిన రచయిత శాంతి నారాయణ కృషికి పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ రాగే హరిత, బండి నారాయణస్వామి,

మిగతా 4 లో...

## నడిమి వంక నుంచి రక్షణకై

# ప్రొటెక్షన్ వాల్‌నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం



లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జనవరి 8 ప్రభాతవార్త**

నడిమి వంక పొంగిపొర్లడం వల్ల కొన్ని ప్రాంతాల్లోని ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉన్నందున ఆ సమస్యకు శాశ్వితపరిష్కారం చూపేందుకై నడిమి వంకకు ప్రొటెక్షన్‌వాల్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 45, 47 డివిజన్ల పరిధిలో ఆదివారం స్థానిక కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, దుర్గాదేవిలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ

మిగతా 4 లో...

# అశ్రు నయనాల మధ్య చరణ్‌రెడ్డి అంత్యక్రియలు

- అంత్యక్రియలకు హాజరైన తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి నయనతారెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు







చరణ్‌రెడ్డి అంత్యక్రియల్లోని దృశ్యాలు

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన చియ్యేడు సింగిల్ విండో ప్రెసిడెంట్ పూలకుంట శివారెడ్డి కుమారుడు చరణ్‌రెడ్డి భౌతిక కాయానికి అశ్రునయనాల మధ్య ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. శివారెడ్డి కుమారుడు చరణ్‌రెడ్డి ఈ నెల 5న బెంగుళూరు నుంచి బైకులో వస్తూ బాగేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన చరణ్ బెంగుళూరులోని కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం చనిపోయాడు. భౌతిక కాయాన్ని ఆదివారం ఉదయం గ్రామానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. వైసీపీ నాయకులు తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీ బోర్డు మెంబర్ తోపుదుర్తి నయనతారెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు చరణ్‌రెడ్డి, భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఇక్కడి నుంచి పోటీ చేస్తే పవన్‌ను గెలిపిస్తా..

## ప్రభాకర్ చౌదరి హాట్ కామెంట్స్



**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ పోటీ చేసే నియోజకవర్గాలపై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. పిఠాపురం (కాకినాడ జిల్లా) తిరుపతి (తిరుపతి జిల్లా ) భీమవరం (పశ్చిమ గోదావరి జిల్లా) కాకినాడ రూరల్ (కాకినాడజిల్లా) ఇలా పలు నియోజకవర్గాల పేర్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనంతపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే

మిగతా 4 లో...

# ఇరిగేషన్ అధికారులూ ఇటువైపు చూడరూ..!

- నెల రోజులుగా అగళి చెరువు గండి పడి నీరు వృథా
- ఇలా అయితే చెరువులోని నీరు మూడు నెలల్లో ఖాళీ



చెరువుకు గండి పడి వృథా అవుతున్న నీరు

**అగళి, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని అతి పెద్ద చెరువు అగళి. దశాబ్దాల కల నెరవేరి 32 సంవత్సరాల అనంతరం అగళి చెరువు వర్షపు నీటితో నిండు కుండలా ఉంది కానీ, మరువ రెండు నెలలపాటు పారింది. ఎగువ ప్రాంతంలో యదేచ్ఛగా వర్షాలు కురవడం, ఎగువ ప్రాంతంలోని చెరువులు,

మిగతా 4 లో...

02ATP08_02ATP08.qxd 08-01-2023 PM 10:41 Page 1



## జగన్ ప్రభుత్వంలో ఇసుకే బంగారమాయే

**- మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర టౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసీపీ పాలన వచ్చినప్పటి నుంచి ఇసుక అనేది బంగారమైందని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఆదివారం మండల పరిధజలోని ఆర్ అనంతపురం రేకుల కుంట తదితరగ్రామాల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తిలకు పలు రకాల పూలతో చెల్లి, మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. టిడిపి హయాంలో రూ.600 రూపాయలు గ్యాస్ ధర ఉంటే సబ్సిడి 200 నుంచి 250 వచ్చేదన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 1150 నుంచి 1200 వరకు ఉందని ఆయన తెలిపారు. గతంలో ట్రాక్టర్ ఇసుక 1000 ఉండేదన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంలో 6వేలు ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా భవనాలు కట్టుకోలేకపోతున్నారని భవన నిర్మాణ కార్మికులు పక్క రాష్ట్రం కార్ణటకకు వలస వెళ్లిపోయారన్నారు. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలను అదుపు చేయాలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి రాష్ట్రంలో మంచి ప్రజాధరణ లభిస్తుండటంతో వైసీపీ నాయకులు ఓర్వలేని వైకాపా టిడిపి కార్యకర్తలు పింఛన్లు తొలగిస్తున్నారన్నారు. తప్పకుండా మన టీడీపీ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతాడు. మనకు అన్యాయం చేసిన ప్రతి ఒక్కరికీ వడ్డీతో సహా చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, టిఎన్ఎస్ఎఫ్ యువకులు, గ్రామ పంచాయితీ అధ్యక్షులు, ఆర్ అనంతపురం తెలుగు దేశం పార్టీ నాయకులు, రేకులకుంట తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్దపల్లి నాయకులు, ప్రజలు మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా జిఎం శేఖర్ ప్రమాణస్వీకారం



జిఎం శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 8 ప్రభాతవార్త**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా బిజెపి పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్, సెంట్రల్ సెన్సార్‌బోర్డు మెంబర్ జిఎం శేఖర్ ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి నూతన కమిటీ సభ్యులు హాజరయ్యారు. అదేవిధంగా జిల్లా చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటి రెడ్‌క్రాస్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణపై కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. అలాగే రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం కోసం కమిటీ సభ్యులు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పిసిసి అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయండి

**-పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహులు**



**నరసింహులు**

**గోరంట్ల, జనవరి 8 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ నూతన పిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గిడుగు రుద్రరాజు సోమవారం శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం పట్టణంలోని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు తెలిపారు. అలాగే ఏఐసిసి కార్యదర్శి మునియప్పన్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డిసిసి ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఏపిసిసి మెంబర్ కెటి శ్రీధర్‌తో పాటు తదితర ముఖ్యనాయకులు హాజరవుతారని ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఇన్‌చార్జ్‌లు, మండల కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు. అలాగే సమీక్షా సమావేశంలో నియోజకవర్గాల వారిగా పార్టీ స్థితిగతులపై సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**గోరంట్ల, జనవరి 8 ప్రభాతవార్త**



**గాయపడిన వ్యక్తి**

మండలంలోని వానవోలుతాండ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడి వెంకటేష్‌నాయక్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం గోరంట్ల నుండి స్వగ్రామమైన వానవోలుతాండాకు వెళుతుండగా మార్గమధ్యంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడడంతో అతనికి తలకు, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే 108 వాహనంలో గోరంట్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

## శ్రీ నెట్టికంటుని సన్నిధిలో పుష్యార్క హోమము

**గుంతకల్లు, జనవరి 08 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో ఆగమ పాఠశాల అధ్యాపకుడు,అర్చకబృందం సంయుక్తంగా పుష్యార్క హోమమును శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆదివారం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో యాగశాలలో వారు శ్రీవారి ఉత్సవమూర్తి విగ్రహం ఉపస్థితించి విశేషంగా అభిషేకాల నిర్వహణతో ప్రత్యేకంగా తమలపాకుల హారం అలంకరణతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి పుష్యార్క హోమమును శాస్త్రోక్తంగా నిర్వహించారు.



**పుష్యార్క హోమము నిర్వహణ దృశ్యం**

## డ్రైవర్లు, క్లీనర్లకు పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలి

**-రాష్ట్ర భారీ వాహన డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి**

**రొద్దం, జనవరి 8 ప్రభాతవార్త**



**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న అసోషియేషన్ నాయకులు**

రోడ్డు మార్గంలో భారీ వాహనాల్లో సరుకులను వివిధ రాష్ట్రాలకు సురక్షితంగా చేరవేయటానికి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని నిద్రలు మాని వేసి గమ్యాలకు చేరుస్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు, క్లీనర్లకు ప్రభుత్వం నుంచి ప్రావిడెంట్ ఫండు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని.. అలాగే రోజువారీ సరుకుల రవాణా వాహన కిరాయి, డీజిల్ అమ్మకం నుంచి భారీ వాహనాల అమ్మకం ద్వారా పన్ను రూపేణా కొంత డబ్బు తీసి సంక్షేమ నిధి ఏర్పాటు పరిక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకునే విధంగా కృషి చేయాలని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు రాష్ట్ర భారీ వాహన డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. అలాగే ట్రిప్ షీట్ విధానాన్ని దేశం మొత్తం కంప్యూటరీకరణ చేసి, డ్రైవర్ లైసెన్సు, క్లీనర్ల గుర్తింపు కార్డు లను ట్రిప్ షీట్‌లో ఎంటర్ చేసి ,డ్రైవర్లు రిటైర్డ్ మెంట్ అయిన తరువాత ప్రావిడెంట్ ఫండ్ వచ్చే విధంగా కృషి చేయాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు.

## జూదరులు 8మంది అరెస్ట్...

**రూ.36,710లు నగదుతో పాటు పేకముక్కలు స్వాధీనం**



**జూదరుల అరెస్ట్ చూపుతున్న వన్‌టౌన్ పోలీస్ బృందం.**

**గుంతకల్లు, జనవరి 08 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని ఆలూరు రోడ్డు రైల్వేబ్రిడ్జి సమీపంలోని ముళ్లకంప చెట్ల నడుమ జూదమాడుతున్న 8మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.36,710ల నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య తెలిపారు. ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటుతో ముద్దాయిల అరెస్ట్ వివరాలు తెలియచేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... తమకు అందిన సమాచారం మేరకు గుంతకల్లు డిఎస్‌పి యు.నరసింగప్ప పర్యవేక్షణలో తాను ఎస్సై మురహరిబాబుతో పాటు స్టేషన్ సిబ్బంది పేకాట స్థావరంపై దాడి చేశామన్నారు. తమ దాడిలో జూదమాడుతున్న కూకట్ల మధుబాబు,బోయ రఘు,చట్ట అంజని కుళ్లాయిస్వామి,జొన్నల మస్తాన్‌వలి,కమ్మ శ్రీనివాసులు,పుల్లమ్మ గారి లోకేష్,ఆత్మకూరు హరికృష్ణ, సంకల శ్రీనివాసులు అను ముద్దాయిలుగా గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి అరెస్టులో భాగంగా ముద్దాయిల వద్ద నుండి సదరు నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## ఓవైపు నీటి వృధా.. మరోవైపు ప్లాస్టిక్ వాడకంపై కమీషనర్ పర్యవేక్షణ



**ఓ ఇంటి వద్ద నీటి వృధా చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న తదితరులు.**



**ఓ హోటల్‌లో పార్శిల్‌కు నిషేదిత ప్లాస్టిక్ వాడకంపై హోటల్ నిర్వాహకుడి పట్ల హెచ్చరిస్తున్న మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, శ్యానిటరి సిబ్బంది.**

**గుంతకల్లు, జనవరి 08 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తూ మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ఆకస్మిక తనిఖీలు చేపట్టడమే కాకుండా మంచినీటి వృధా చేయకూడదంటూ ప్రజలకు అవగాహనతో తనదైనశైలిలో మందలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం ఆయన పర్యటనలో భాగంగా రైల్వేస్టేషన్ రోడ్డు, మండిబజార్ తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ పలువురు తమతమ ఇంటి వద్ద మంచినీటిని వృధా చేస్తున్న తీరును గుర్తించి వారికి నీటి యొక్క విలువలను తెలియచేస్తూ నీటిని పొదుపుగా వాడుకోవాలంటూ హితవుగా చెబుతూ తనదైనశైలిలో మందలించారు. ఈక్రమంలోనే పట్టణంలోని ప్రధాన రహదారిలో గల పల్లవి హోటల్‌ను సందర్శించి ఆ హోటల్ నిర్వహణలో తయారుచేయు పదార్థములను వాటికి వినియోగించు వస్తువుల వాడకంలో నాణ్యతను పరిశీలిస్తూ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా పార్శిల్ విభాగంలో ప్రభుత్వ ఉత్తర్వుల నిషేదిత ప్లాస్టిక్ వాడకను గుర్తించి వాటిని సీజ్ చేస్తూ హెచ్చరించారు. అలాగే హోటల్‌లో అపరిశుభ్రతకు చోటివ్వకుండా పరిశుభ్రత ప్రధానమన్న సత్యాన్ని గుర్తించాలని హోటల్ నిర్వాహకుడికి సూచిస్తూ నిషేదిత ప్లాస్టిక్ వాడకంపై జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ శ్యానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, ప్రజలను వేరుచేసే కుట్ర చేస్తున్న ప్రభుత్వం

**-సరైన క్రమంలో జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం**



**మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నపాటి మంజుల**



**హాజరైన ఎపిటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు**

**కొత్తచెరువు, జనవరి 08, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులను, ప్రజలను వేరుచేసే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే జీతాలకు బోర్డుల ఏర్పాటుకు జీవో జారీ చేసినట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చిన్నపాటి మంజుల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కొత్తచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పదవి విరమణ అనంతరం జీవితానికి భద్రతలేని సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు, మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ బిల్లులు, వెంటనే ఎత్తివేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు తమ హక్కుల కోసం, విద్యా సమస్యల కోసం నిరాహారదీక్షలు, ర్యాలీలు, ధర్నాలు శాంతియుతంగా చేస్తున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ వారిపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వానికి సరికాదన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారం, విద్యా సంస్థల కోసం నిరంతరం పోరాడుతున్నది ఒక్క ఎపిటిఎఫ్ సంఘం మాత్రమేఅన్నారు. ఎపిటిఎఫ్ ఆవిర్భావం నుండి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఉపాధ్యాయ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. ఇటీవల ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో 100 రోజుల ఉద్యమ కార్యాచరణను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పలు ఉపాధ్యాయ సమస్యలపై దిగ్విజయంగా ప్రభుత్వంపై పోరాటం చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అభ్యశిస్తే మంచి సమాజమే స్థాపించబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబులలో లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని ఈ సదర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండింటిని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో 800 పాఠశాలలను విలీనం చేయ్యడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటున్నదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యమాల్లో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే ఎపిటిఎఫ్ ఉద్యమంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర ఆడికన్వీనర్ బి.కె.ముత్యాలప్ప, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసులు, త్రిమూర్తి, గౌరవాధ్యక్షులు పి.వి.మాధవ, జిల్లా సబ్‌కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ఆర్.చంద్ర, జనార్ధన, అంజనామూర్తి, శ్రీవాణి, అనితరాణి, భానుప్రియ, లలితమ్మ, చెన్నకేశవ, ఈశ్వరప్ప, నరసింహులు, నాగభూషణ, తదితర ఎపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్యశిబిరం



వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జనవరి 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి సహకారంతోజనసేన నాయకులు పూలశివ ఆధ్వర్యంలో లోచర్ల ప్రభుత్వ పాఠశాల నందు ఆదివారం ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలశివ ప్రసాద్‌మాట్లాడుతూ, తన తాత అయిన పూలకోనప్ప జ్ఞాపకార్థం ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి వచ్చిన రోగులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేర వైద్యులు డాక్టర్ రామ్‌కుమార్ వారి బృందం పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

**గుంతకల్లు, జనవరి 08 ప్రభాతవార్త**



**ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత స్వాతి**

గుంతకల్లు పట్టణపరిధిలోని పాతగుంతకల్లు అంకాలమ్మ గుడి సమీపంలోని ఓ నివాసంలో స్వాతి (25) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆదివారం టూటౌన్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు... పాత గుంతకల్లు ప్రాంతంలో నివాసముంటున్న కురువ బండయ్య తనయ స్వాతి (భర్త సతీష్‌కుమార్ రైల్వేఉద్యోగి) గత వారం రోజుల క్రితం పుట్టింటికి చేరుకుందని శనివారం రాత్రి కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతురాలి బంధువుల వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసుకుని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామన్నారు. ఇదిలా ఉండగా మృతురాలు పెద్దనాన్న తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ కురుబ శివన్న సోదరుడు కురుబ బండయ్య తనయ కావడంతో విషయం తెలుసుకున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు పార్టీ శ్రేణులు కురుబ సురేష్, హనుమంతు, పాల మల్లికార్జున,జింకల జగన్నాథ్,నందీశ్వర్,కొండపల్లి గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## దూకుడు పెంచుతున్న తేదేపా యువత

**-ఎమ్మెల్యే పదవికి మేము సైతం అంటున్న యువకులు**

**గుడిబండ, జనవరి 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అప్పుడే ఎన్నికల హడావుడి మొదలైంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో యువతకు 40 శాతం సీట్లు ఇస్తామని ప్రకటించడంతో మడకశిర నియోజకవర్గంలో యువకులు మేము సైతం అంటూ రాజకీయ చదరంగంలో దూసుకుపోతున్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మాటల దాడులతో వైకాపా నేతలు, తేదేపా నేతలు ఢీ అంటే ఢీ అంటున్నారు. 2009లో మడకశిర నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో అప్పటి నుంచి తెలుగు దేశ ంపార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే ఈరన్న మూడు సార్లు పోటీ చేసి ఒకసారి గెలుపొంది రెండు సార్లు ఓడిపోయారు. ఈ తరుణంలో మడకశిర నియోజకవర్గంలోని యువకులు ఈ సారి యువతకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబునాయుడుకు దాదాపు 9 మంది తమ బయోడేటాలను అందించారు.

ఈ క్రమంలో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారంటూ ఆశావహులు తెలుపుతున్నారు. ఈ తరుణంలో గుడిబండ మండలానికి చెందిన తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సిసిగిరి మంజునాథ్ ఒక అడుగు ముందుకేసి స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామిని స్థానిక సమస్యలు, అవినీతిపై ప్రశ్నిస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామిని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తప్ప ఇంత వరకు తెలుగు దేశం పార్టీలో మరెవరు స్థానిక ఎమ్మెల్యే అవినీతి అవినీతి ఆరోపణలపై నోరు మెదపలేదు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లకు మంజునాథ్ ఒక ఆశాదీపంగా కనిపిస్తున్నాడు. మరి తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఏమి నిర్ణయం తీసుకుంటుందో తెదేపాలోఎమ్మెల్యే టికెట్ ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## బెస్తలు రాజకీయంగా ఎదగాలి



**ఆర్.జె.రత్నాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బెస్తసంఘం నాయకులు దృశ్యం**

**పుట్టపర్తిటౌన్,జనవరి 08, ప్రభాతవార్త**

బెస్తకులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగాఎదగాలని అందరూ ఐక్యంగా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని జిల్లా బెస్తసంఘం అధ్యక్షులు బెస్త చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం పుట్టపర్తిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద జిల్లా బెస్త నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనాదిగా బెస్తలను ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలు వినియోగించుకుంటున్నాయన్నారు. బెస్తలు ఐక్యతతో రాజ్యాధికారం సాధించవచ్చున్నారు. గ్రామస్థాయి నుండి బెస్తలను చైతన్యపరుస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. పలువురు వక్తలుమాట్లాడుతూ, త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని, ఆఫ్‌కాఫ్ ఛైర్మన్‌గా బెస్తలను నియమించాలని, మత్స్య సహకార సంఘాలలో బెస్తలకే చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమావేశంలో వచ్చే మార్చినాటికి కమిటీలు, సభ్యత్వం పూర్తీ చేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జైసాయి, కార్యదర్శులుగా కేశవ, రవి గౌరవ అధ్యక్షులుగా బెస్త శివ, నారాయణప్ప, లక్ష్మినారాయణలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు బయన్న, గౌరవ సలహాదారులు బెస్త చలపతి, సుధా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మర్యాదపూర్వకంగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను కలసి గజమాలతో సత్కరించారు.

## పేద ప్రజలకు వైద్యం అందించడంలో సంతృప్తి ఉంది

**-రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, రామకృష్ణ**



రోటరీ క్లబ్ సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**ధర్మవరం, జనవరి 8 ప్రభాతవార్త**

పేద ప్రజలకు వైద్యం అందించడంలో సంతృప్తి నిచ్చిందని, రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయసింహా, క్యాంపు చైర్మన్ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో రోటరీ క్లబ్ శంకర కంటి ఆసుపత్రి-బెంగుళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ-అనంతపురం జిల్లా వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంను నిర్వహించారు. అనంతరం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ.. శిబిరానికి 187 మంది రోగులు హాజరు కాగా, ఆపరేషన్‌కు 114 మంది ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్యజా ఒపకార్థం వీరి భర్త కలవల మురళీధర్, కుమారుడు కలవల నాగ తేజ, కోడలు శర్వాణి, మనవడు కలవల మీహాను-సుకన్య సిల్క్స్ ధర్మవరం వారు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. అదే విధంగాప్రతి శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన రోగులకు, మొత్తం రవాణా సౌకర్యమును కీ.కె.ఉలిక్కిరెడ్డి కుమారుడు కె.రామచంద్రారెడ్డి అండ్ మిత్రులు వ్యవహరించడం ఎంతో సంతోషంగాఉందని తెలిపారు. నేత్రదానంతోనే రెండు జీవితాలలో వెలుగు కూడా నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ కంటి చూపు ప్రసాదించడంలో లక్ష్యంగానే నేడు రోటరీ క్లబ్ పనిచేస్తోందని తెలిపారు. అనంతరం దాతలతో పాటు శంకరా కంటి ఆసుపత్రి డాక్టర్ మనీషా, పిఆర్ఓ శివప్రకాష్‌లను రోటరీ క్లబ్ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోరోటరీ క్లబ్ నాగభూషణం, చందా జయచంద్ర, మనోహర్ గుప్తా,సత్రాల ప్రసన్నకుమార్, సోలిగాల్ల వెంకటేషులు, శివయ్య, కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

## సైకో పాలనకు చమరగీతం పాడండి



ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

**ముదిగుబ్బ, జనవరి 8 ప్రభాతవార్త**

సైకో ముఖ్యమంత్రి పాలనకు చమరగీతం పాడాలని టిడిపి పట్టణ కన్వీనర్ మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో భాగంగా ఆదివారం 12,13 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్సుగా వైసిపి పాలన సాగుతోందని ఈ రాష్ట్రానికి పట్టిన సైకో పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. రాబోవు రోజుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండి ఈ రాక్షసపాలనను అంతమొందించే దిశగా ప్రజలు ఆలోచించాలన్నారు. తన ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలకు చుక్కలు చూపిస్తూ ప్రతిపక్షపార్టీల మనుగుడను నిర్వీర్యం చేయడానికి జిఒ నెంబర్-1 తేవడం తగ్లక్ పాలనకు నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి దిక్కుతోచని స్థితికి చేరుకున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి నాయకులకు వైసిపి పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఇంటింటా తిరుగుతూ వారు ప్రజలను మమేకం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, గడ్డం మోహన్, సుబ్బరాయుడు, చికెన్ తిరుపాల్, నంద, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరి

**-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 08, ప్రభాతవార్త ప్రతినిధి:**

సోమవారం నిర్వహించనున్న స్పందన కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తప్పనిసరిగా కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 9వ తేది సోమవారం "స్పందన" గ్రీవెన్స్‌ను పుట్టపర్తి కలెక్టరేట్‌లోని విసి హాలులో ఉదయం 09:30 గంటల నుండి యథాతథంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు తమ సమస్యలపై అర్జీలను ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్‌తో పాటు అందజేయాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలన్నారు.

## 12న ముగ్గుల పోటీలు

**పుట్టపర్తిటౌన్, జనవరి 08, ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ నెల 12న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ముగ్గుల పోటీలలో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే పాల్గొనే మహిళలందరికీ కన్సలేషన్ బహుమతులు అందజేస్తామన్నారు. ఆక్తిగల పట్టణ మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఉట్ల సోము 9704569811, శ్రీవాణి 9398306839 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న జగన్..!

**- రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,**
**- అట్టహాసంగా జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జి.యం.ఎస్.మీరాన్ బాషా ఆత్మీయ సన్మానం**
**- ప్రభుత్వం మసీదులు, దర్గాల అభివృద్ధికి రూ.కోటి నిధులు మంజూరు చేసిందని వెల్లడి**



ఐక్యతను చాటుతున్న నదీమ్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు



జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు జి.యం.ఎస్.మీరాన్ బాషాను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వక్ఫ్ బోర్డు జిల్లా ఛైర్మెన్ రిజ్వాన్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు పట్టణానికి చెందిన జి.యం. ఎస్.మీ రాన్ బాషా ఆత్మీయ సన్మాన కార్యక్రమం పట్టణంలోని పాత బజార్ ఫకృద్దీన్ జండా కట్ట ప్రాంతంలో అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత జండా కట్టవద్ద ప్రత్యేక ప్రార్థనల అనం తరం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రప టానికి ముస్లీం మైనార్టీలతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించి మీరాన్‌బాషాను షాలు వాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన తరువాత అటు కేంద్రంలో గాని ఇటు రాష్ట్రంలోనూ ముస్లీం మైనార్టీలు అభివృద్ధి చెందడానికి ఎవరూ దృష్టి పెట్టలేదన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 4శాతం రిజర్వుషన్లు కల్పించడంవల్ల ఎందరో ఉన్నత చదువులు చదువుకొని రాణిస్తున్నారన్నారు. సీయం జగన్ ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఎమ్మెల్యే, ఎంఎల్‌సీ, నామినేటెడ్ పదువుల్లో ప్రాధా న్యత కల్పిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలు గెలిచి జగన్‌ను మళ్లీ సీయం చేసుకోవడానికి ఉరవకొండలో విశ్వేశ్వరెడ్డిను గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాడు దివంగత సీయం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి కొనగోలు చేసిన భూమిలో పయ్యావుల కేశవ్ 14 సర్వే నంబర్లతో దొంగ పట్టాలు పంచి ఓట్లు వేయించుకొని వెళ్లిపోతే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ భూమితోపాటు మరింత కొంత భూమి కొని 3వేల మందికి పట్టాలిచ్చామని అందులో 1100 మంది ముస్లీం మైనార్టీ లేనన్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వా రా 280 కుటుంబాలకు ప్రయోజనం చేకూరు తోందన్నారు. ఉర్దూ పాఠశాలను నాడు-నేడు కింద 28 లక్షలతో అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈద్గా, ఖబరస్థాన్ ప్రహరీ గోడలను 28 లక్షలతో, జైనబ్బీ దర్గా రోడ్డును 5 లక్షలతో రోడ్డు ఏర్పాటు చేయడం జరగిందన్నారు. నియోజకవర్గంలోని మసీదులు, ప్రార్థనా మందిరాలను కోటి నిధులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక జరుగు తోందన్నారు. రాష్ట్రంలో మత స్వేచ్ఛ, మత సామరస్యానికి జగన్ కృషి చేస్తున్నారన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ రిజ్వాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు 10వేల ఎకరాలకుపైగా ఉండగా ఒక్క అనంతపురం జిల్లాలోనే 5,600 ఎకరాలు ఉన్నాయని వాటి పరిరక్షణకు చర్యలు తీసుకొం టున్నామన్నారు. అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నామ న్నారు. సన్మాన గ్రహీత జి.యం. ఎస్.మీరాన్ బాషా మాట్లాడుతూ తనపై నమ్మక ముంచి అవకాశం కల్పించిన సీయం జగన్, విశ్వేశ్వరరెడ్డి ఆశయాలకు అను గుణంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ ఛైర్మెన్ అహమ్మద్ బాషా, జాయింట్ సెక్రెటరీ ఖాజా, మైనార్టీ పెద్దలు ఖలిమ్ అబ్దుల్ హై, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీ టీసీ ఏ.సి. పార్వతమ్మ, సర్పంచ్ యం.లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం. నరసింహులు, ఉరవకొండ, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెర్లు వడ్ల షేక్షావలి, బి.తేజోనాథ్, యం.అశోక్‌కుమార్, జోగి వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ మైనార్టీ పట్టణ అధ్య క్షుడు పామిడి జాకీర్, వైసీపీ మైనార్టీ నాయకులు బి.ఆసిఫ్, వన్నూరుసాబ్, శర్మస్, లతీఫ్, షహనాజ్ బేగం, గుత్తి బాను, అన్వర్, అయ్యార్ దాదు, కపట్రాళ్ల జాఫర్, జండా జిలాన్, జీయం ఎస్ వలీ అహమ్మద్, నూర్ అహమ్మద్, ఉస్మాన్, హోతూరు బాషా, వడ్ల సలీమ్, ఇంతియాజ్, జిలాన్, బేల్దార్ శర్మస్, ఖాధర్, రఫీ, తాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

**- అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం - కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి - నియోజకవర్గంలో 'కొత్తకోట'ను ఆదరిస్తున్న ప్రజలు**



సోమశేఖర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



తాను వేసిన బోరును కాలనీ మహిళలతో కలిసి పూజలు నిర్వహిస్తున్న కొత్తకోట

నల్లమాడ జనవరి 08 ప్రభాతవార్త,

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కురుమాల ప్రజల ఆహ్వానం మేరకు గతంలో తాను వేయించిన తాగు నీటి బోరును ఆదివారం ఆయన సందర్శించి పూజలు నిర్వంచారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు దుశ్శాలువ, పూలమాలతో ఆయనకు ఘనంగా సత్కరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహిం చారు. కాలనీ మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు వైఎస్సా ర్‌సీపీ లీడర్‌గా పుట్టపర్తి నియోజ కవర్గంలో కీలకంగా వ్యవహరిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో తాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో దాదాపు 100 బోర్లును సొంత ఖర్చులతో తవ్వించి వాటికి అవసరమైన విద్యుత్, మోటర్లు, స్టాటర్లు, పైపులను సైతం సమకూర్చారు. వాటిలో అత్యధిక శాతం బోర్లు నేటికి తాగునీటి సరఫరా చేస్తూ ప్రజల దాహం తీరుస్తున్నాయని ఆయన తెలిపారు. వైసీపీ అధిష్ఠానం నిర్ణయానికి పార్టీలోని ప్రతి ఒక్కరు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. తాను ఎవరికి వ్యతిరేకం కాదని వచ్చే ఎన్నికల్లో అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. తాగునీటి బోరు తవ్వించి 10ఏళ్ళు పైబడినా నేటికి బోరులో నీరు పుష్కలంగా వస్తోందని, గ్రామమంతా ఈ బోరు బావి నీటితోనే దాహం తీర్చుకుంటున్నామని, మీరు చేసిన మేలు ఎన్నటికీ మర్చిపోలేమని కొత్తకోట సోమశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు చక్రదర్‌రెడ్డి, వైకాపా నాయకులు రవిచంద్రారెడ్డి, హాబీ బుల్లా, రెడ్డెప్ప, విశ్రాంత వీఆర్ఓ కేశవరెడ్డి, కొత్తకోట సర్పంచు కేశప్ప, రాఘునాధరెడ్డి, గిరిజా పతి, వంకరకుంట రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ - ఎమ్మెల్యే సిద్దారెడ్డి




అర్బన్‌హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, జనవరి 8 ప్రభాతవార్త

వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చి విరివిగా నిధులుమంజూరు చేస్తూ నూతన వైద్య శాలల నిర్మాణాలు చేపట్టి, పేద మధ్య తరగతి కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తున్నారని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపల్ పరిధిలోని మోతిపల్లిలో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సకాలంలో అర్బన్‌హెల్త్ సెంటర్‌ను పూర్తి చేసి ప్రజలకు అందించిన కాంట్రాక్టర్ జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతి సచివాలయ పరి ధిలోని హెల్త్ సెంట ర్లను అందుబాటులోకి తీసుకొచ్చారని, దీంతో పాటు గా కదిరి మున్సిపాలిటీకి సంబంధించి నాలుగువైపులా నాలుగు డా.వై ఎస్ ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ అర్బన్ హెల్త్ సెంటర్లలో మంచి డాక్టర్లను ఏర్పాటు ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు చిన్నచిన్న జబ్బులకు చికిత్స అందించడంతోపాటు రోగులకు అవసరమైన రక్త పరీక్షలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా అందు బాటులో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రాన్ని అత్యాధునిక వసతులు, పనిముట్లు ఆసుపత్రి ఫర్నీచర్ అన్ని కొత్త హంగులతో ప్రజలకు వసతులు అందుబా టులోకి తెచ్చామన్నారు. ప్రతి పేదవానికి కార్పోరేట స్థాయి వైద్యం అందించాలన్న ఉద్దేశ్యం తో వైద్యశాలలు ఆధుని కరం గా తీర్చి దిద్దుతున్నామ న్నా రు. టీడీపీ ప్రభుత్వ హ యాం లో వైద్య సేవలు అన్ని నిర్వీ ర్యం అయి రోగులుచాలా ఇబ్బ ందులు పడేవారన్నారు. అయి తే ప్రస్తుతం ఆ పరిస్థితులకు చెక్కు పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ 108, 104 సర్వీసులను, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆశాకార్యకర్తలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న సహకారంతోనే నేడు ఇంత అధునాధనమైన భవనాలు, వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలుగుతున్నామ న్నారు. అనంతరం మొక్కలను నాటి పర్యవరణాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ చైర్మన్ పరికి నజి మున్నీసా సాధిక్, డా.తేజ్ కుమార్, వైస్ చైర్మన్ కొమ్ముగంగాదేవి శంకర, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు గిరిజమ్మ, ఖాసీం, మురళీ, కృపాకర్‌రెడ్డి, జరిపిటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులూ.. ఇటువైపు చూడరూ..!





అగళి చెరువులో గండి పడిన దృశ్యం - నీరు తగ్గిన దృశ్యం

( మొదటి పేజీ తరువాయి ) కుంటలు నిండి సువర్ణముఖి ద్వారా అగళి చెరువుకు నీరు చేరింది. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే అగళి చెరువు మరువ వద్ద, చెరువు కింది భాగంలో గండి పడి నెల రోజులుగా నీళ్లు వృథా అవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఇటుపక్క కన్నెత్తి చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇలా నీళ్లు వృథా అవుతుంటే పట్టించుకునే నాథుడే లేడని , ఇక రెండు మూడు నెలలు ఇటువైపు చూడకుండా అధికారులు కిమ్మనకుండా ఉంటే అగళి చెరువు మూడు నెలల్లో ఖాళీ అవుతుంది. ఇప్పటికే చెరువులో నీటి మట్టం తగ్గుతోంది. చెరువు కింద భాగం నుంచి గండి పడి మరువ ద్వారా యదేచ్చగా నీరు పోతున్నా పట్టించుకునే వారు లేరు. రాకరాక మూడు దశాబ్దాల అనంతరం భాగా వర్షాలు కురిసి చెరువు నిండింది కానీ ఆ చెరువులోని నీరు సంవత్సర కాలం పాటు నిలిచి ఉంటే భూ గర్భ జలాలు పెరిగి బోర్లు బావులలో నీరు ఉంటుంది. 2-3 వందల అడుగులకే నీరు దొరుకుతోంది. చెరువు నిండక ముందు 1200 నుంచి 1500 అడుగులు తవ్వితే గాని పాతాళగంగ పైకి రాని పరిస్థితి. ఈ ఏడు వర్షాలు భాగా కురిసి చెరువు నిండటంతో చెరువులోని నీళ్లను వృథా కాకుండా ఉంచితే వేలాది బోర్లు, బావుల నీటి మట్టం ఉన్న బోర్లలో పెరగడం, కొత్త బోర్లలో 2-3 వందల అడుగులకే నీరు దొరుకుతుంది. ఇది రైతులకు ఎంతో ఉపయోగకరం, కానీ గత నెల రోజులుగా చెరువులోని నీళ్లు గండి పడి వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు , రైతులు అన్ని పార్టీల నాయకులు చొరవ తీసుకుని గండిపడిన చోట ఇసుక, సిమెంట్ బస్తాలను వేస్తే వృథా అవుతున్న నీటిని అరికట్ట వచ్చని ఆ పని ముందుగా చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

# రాయలసీమ చరిత్ర ఎంతో గొప్పది



ఆర్.నారాయణమూర్తిని కలిసిన మాజీ సైనిక ఉద్యోగులు

( మొదటి పేజీ తరువాయి ) బొజ్జ దశరథ రామిరెడ్డి, అశోక్‌వర్దన్‌రెడ్డి, రాజారామ్, వేణుగోపాల్‌రెడ్డి, పిత్తిరెడ్డి నాగార్జునరెడ్డి, సీమ కృష్ణలతోపాటు తూముచర్ల రాజారాం, చిదంబర రెడ్డి, నాగేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, రియాజ్, షరీఫ్, సురేష్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, ఏలూరి ఎంగన్న, జెన్నే ఆనంద్, కృష్ణవేణి, అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, మధురశ్రీ, వెంకటరమణ, జప్పే శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు మునుపు మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నేతలు క్యాప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తిని కలిసి అభినందించారు.

# రాష్ట్రాభివృద్ధి చెందాలంటే జగనన్నతోనే సాధ్యం

**- ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం**
**- గడపగడపకు కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యే, జెడ్‌పిచైర్‌పర్సన్**



ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న దృశ్యం



అందిన సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరోవైపు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. మండలంలోని నారసింపల్లి పంచాయ తీలోని యరబల్లి, నారసింపల్లి గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మల ఆధ్వర్యంలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతి గ్రామంలో మహిళలు భారీ ఎత్తున హారతులు పడుతూ ఎంపి, ఎమ్మెల్యే, జెడ్‌పిచైర్‌పర్సన్లకు స్వాగతం పలికారు.

ప్రతి గ్రామంలో ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీ తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాలంటీర్లు, సచివాలయాల ద్వారా ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అం టూ ఇప్పటి వరకు అందిన పథకాలను వివరిస్తూ ఇంకా సమస్యలు ఏమైనా వుంటే పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని తప్పనిసరిగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికి అందచేస్తామని వారు హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచు పెయ్యాల వెంకటశివారెడ్డి, పద్మనాభరెడ్డి, హరినాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ వేణు గోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి, గంగాధర్, బోర్‌వెల్ రాము, ఎంపిపి ప్రమీలమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధను ంజయరెడ్డి, మార్కెటయార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, ఎంపిడిఓ రఘునాథగుప్తా, తహశీ ల్దార్ రంగనాయకులు, సిఐ సుబ్బరాయుడు, వైస్‌ఎంపిపి నాగభూషణంరెడ్డి, మండల అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సర్పంచులు సరోజా నాగేనాయక్, నర్సిరెడ్డి, అశ్వర్థరెడ్డి, నరిసిరెడ్డి, ఆది, వెంకట రమణ, ప్రభాక ర్‌స్వామి, ఉపసర్పంచు బుల్లెట్ బాబు, శ్రీనివాసులు, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, ఇదయ తుల్లా, అతావుల్లా, నరసింహారెడ్డి (సమర), మిక్చర్ కృష్ణారెడ్డి, ఎంపి టిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశా కిరణం క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**- టీడీపీ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి**





క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం తురకపల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయ కులు పిజెఆర్ ట్రస్టు సభ్యులు పెరు మాళ్ల జీవా నందరెడ్డి పేరు మీద పేద ప్రజల ఆశాజ్యోతి ఆశా కిరణం నూ తన సంవతసరం (2023) క్యాలెం డర్‌ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరు మాళ్ల జీవానందరెడ్డి చేతుల మీదుగా అనంతపురం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జీవానందరెడ్డి తల్లి నిర్మలమ్మ, జీవానందరెడ్డి భార్య వాలీగ్రీన్‌గార్మెంట్ అధినేత పెరుమాళ్ల మమతా రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం తుర్కపల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. జీవానందరెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్ర మాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ద్వారా పెరుమాళ్ల మమతారెడ్డి 2వేల మంది మహిళలకు ఉపాధి కల్పించి 2వేల కుటుంబాల్ని ఆదుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ క్యాలెండర్‌ను గుంతకల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యమ్రంలో విజయ్ భరత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నాగిరెడ్డి, చంద్రహాసన్‌రె డ్డి, నారాయణస్వామి, రాజు, జశ్వంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, గురునాథ్‌రెడ్డి, గరుడ శేఖర్‌రెడ్డి, నల్లప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న వైకాపా ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి**



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాల్, జనవరి 8 ప్రభాతవార్త

మండల పరిదిలోని చంద్రగిరి గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచు ప్రభావతమ్మ ఆధ్వర్యంలో గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథిగా ప్రబుత్వ విప్ కాపు రామ చంద్రరావెడ్డి హాజరై మాట్లాడుతూ.. గ్రామీణప్రాంతాల్లోని ప్రజలందరి కీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లోకి జమా చేస్తుంటే ఇలాంటి ప్రభుత్వం మళ్లీ మళ్లీరావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభు త్వం దేశంలోనే 4వ స్థానంలో ఉందన్నారు. ప్రజల మంచి కోరే ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీమళ్లీ ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల కార్యక్రమాల గురించి ప్రభుత్వవిప్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ పూర్తిగా మద్దతు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు కొనియాడారు. పిల్లలకు మామయ్యగా, మహిళలకు అన్నగా, కొడుకుగా, తమ్ముడిగా కుటుంబంలో ఒకడిగా ఉంటూ ప్రజల క్షేమమే ముఖ్యమంత్రి క్షేమమని కొనియాడారు. ఈకార్యక్రమంలో వారితోపాటు ఎంపిపియు. పద్మ, వైస్ఎం పిపిలు కందేపల్లి రమేష్, నాగరత్నమ్మ, సర్పంచులు పరమేశ్వర, తిప్పేస్వామి, ముక్కన్న, ఆంజి నేయులు, గాదిలింగ, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, నాయ కులుచంద్రశేఖర్‌రెడ్డి, కోతిరెడ్డి, రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి, జయరామిరెడ్డి, మనోహ ర్‌శెట్టి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, జిల్లా స్టేరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజి నేయులు, బొమ్మనహాళ్ నాయుడు, ఫోటో స్టూడి యో బసవరాజు, లక్ష్మిరెడ్డి, తిరుమలరెడ్డి, హరే సముద్రం లక్ష్మినారాయణ, హరే సముద్రం రాము, సింగేపల్లి సర్పంచ్ క్రిష్ణ, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెప్పతిరునాలకు ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



ఏర్పాట్లు పరిశీస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, జనవరి 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పంతులచెరువు గ్రామ పంతులచెరువు నందు ఈ నెల 17వ తేదిన మధ్యాహ్నం 3 గంటలక నిర్వహించు తెప్పతిరునాల మహోత్సవ ఏర్పాట్లును కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే పంతులచెరువు ప్రాంతాన్ని కలియతిరిగి తెప్పను ఏ ప్రాంతంలో అమర్చాలి, తిరుణాలకు వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలన్న అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ రమణారెడ్డి, సిం గిల్ విండో అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర, బిసి సెల్ లక్ష్మీపతి యాదవ్, కరీం, బాసుఖాన్, నరసి ంహులు, ఆది నారా యణరెడ్డి, రామచంద్ర, చిన్న పరెడ్డి, ఆంజినేయులు, నరసింహులు, బాలకృష్ణరెడ్డి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో అభివృద్ధికి చిరునామా మేమే

( మొదటి పేజీ తరువాయి ) గౌరవం కూడా నీవు తీస్తున్నావని పేర్కొన్నారు. నీవు ఎంపిగా ఉన్నప్పుడుకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనే చెప్పులతో కొట్టుకోలేదా అన్నారు. ముస్లింలంటే మాకు గౌరవమే అని, జెండా మోసిన కార్యకర్తలు అనేక మంది ఉండగా మేయర్‌పదవి ఒక అనామకునికి కట్టపెట్టారని ఆరోపించారు. మాజీ డిఎస్పీ బాల నరసింహారెడ్డి వైఎస్ఆర్‌సిపి కండువా వేసుకున్న వ్యక్తి ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. సొంత పార్టీ వారితో నిక్కచ్చిగా ఉంటాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి 25 వేల ఓట్లు సంపాదించారు. నీవు ఫ్యాన్ లేకుండా తెచ్చుకోగలవా అన్నారు. పెద్ద మనసు పెట్టుకో వెంకట్రామిరెడ్డి నన్ను గోక్కోవద్దు అన్నారు. 30 ఏళ్లపాటు రాజకీయంలో ఉండి శాసనసభ, లోకసభలో ఒక్కసారైనా నీవు ప్రజా సమస్యలపై మాట్లాడావా, నేను శాసనసభ్యులుగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అనేక అంశాలపై శాసనసభలో మాట్లాడానన్నారు. అగ్రిగోల్డ్, అభయ గోల్డ్ గురించి అధికారంలో ఉన్నప్పుడే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. కావాలంటే క్లిప్ ంగ్స్ విడుదల చేస్తాను. నాకు సిగ్గు కాదు నీకు సిగ్గుండాలి, వైసీపీ ఓటమి జగన్ ఇంటికి పోవడమే లక్ష్యంగా నగరంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తానంటే, చంద్రబాబునాయుడు ఆదేశిస్తే భుజం మీద చేయి వేసి దగ్గరుండి గెలిపిస్తానని పేర్కొన్నారు.

# నడిమి వంక నుంచి రక్షణకై ప్రొటెక్షన్‌వాల్‌నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం

( మొదటి పేజీ తరువాయి ) వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా స్థానికులు ఇటీవల వరద ప్రభావంతో నడిమి వంక పొంగి ప్రవహించి వీధుల్లోకి వరద ప్రభావం వచ్చిందని దీని నుంచి తమకు శాశ్విత పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గతంలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి నిదులు మంజూరు అయినా గత పాలకులు ఆ నిధులను డైవర్ట్ చేయడం వల్ల సమస్య తలెత్తిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లామని ప్రొటెక్షన్‌వాల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పనులు ప్రారంభించిభవిష్యత్తులో కాలనీల్లోకి వరద నీరు రాకుండా శాశ్విత పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. ఇదే సందర్భంలో స్థానికంగానివశిస్తున్న టీడీపీ కార్యకర్త ఎమ్మెల్యే అనంతను కలిసి నేను టీడీపీ అభిమానినని అయినప్పటికీ మీ మంచే మిమ్మల్ని కాపాడుతోందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్‌తోపాటు పలువురు నేతలు వైసీపీ కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# ఇక్కడి నుంచి పోటీ చేస్తే పవన్‌ను గెలిపిస్తా..

( మొదటి పేజీ తరువాయి ) ప్రభాకర్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం అర్బన్ నుంచి పవన్‌కళ్యాణ్ పోటీ చేస్తే ఆయనను గెలిపిస్తానన్నారు. 2014 లో ఆయన తన గెలుపుకు పాటు పడ్డారని, కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఆయన అనంతపురం నుంచి పోటీ చేస్తే ఎమ్మెల్యేగా గెలిపిస్తానని హాట్ కామెంట్స్ చేశారు. ప్రభాకర్ చౌదరి 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో టిడిపి అభ్యర్థి అనంత వెంకట రామిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయన పోటీ చేసే వీలుంది. లేదా ఈ స్థానాన్ని టిడిపి- జనసేన పొత్తు కుదిరితే జనసేనకు కేటాయించే అవకాశం ఉంది. అనంతపురం అర్బన్ నయోజకవ ర్గంలోకాపు (బలిజ) ఓ టర్ల సంఖ్య ఎక్కువ. ఈ నియోజక వర్గంలో దాదాపు 40వేల వరకు కాపు ఓట్లు ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ చౌదరి వ్యాఖ్యలకు ముందే అనంతపురం అర్బన్ నుంచి కూడా పవన్‌కళ్యాణ్ పోటీ చేసే అవకాశం ఉందని గతంలో వార్తలు వచ్చాయి. 2009లో చిరంజీవి ఏర్పాటు చేసి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థికి అనంతపురం అర్బన్‌లో 30వేల వరకు ఓట్లు రావడం గమనార్హం. 2019లో ఇక్కడ జనసేన అభ్యర్థి టిసి వరుణ్ పోటీ చేశారు. ఆయనకు 11వేల ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్‌లో ఈసారి సైతం జనసేన పార్టీ పోటీ చేసే వీలుందని అంటున్నారు. ఈ క్రమంలో ఇక్కడ నుంచి జనసేనాని పవన్‌కళ్యాణ్ పోటీ చేస్తే ఆయన గెలుపుకు తాను కృషి చేస్తానని తెలిపారు. జగనన్న ఇంటికి పంపడమే టిడిపి, జనసేన లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికలకు సంబంధించి తనకు ప్రత్యేక వ్యూహం ఉందని పవన్‌కళ్యా ణ్‌పేర్కొన్నారని ప్రభాకర్ చౌదరి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ చౌదరి వ్యాఖ్యలపై అటు తెలుగుదేశం పార్టీ నేతలు ఇటు జనసేన పార్టీ నేతలు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.